పాదయాత్రగా మల్లన్న సన్నిధికి..



బోడుప్పల్: స్థానిక అమ్మసాని వెంకట్‌రెడ్డి కాలనీలోని మల్లన్న స్వయంభు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయం నుంచి ఆదివారం 34 మంది శివ స్వాములు శ్రీశైలం క్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరారు. మల్లికార్జున గురుస్వామి, సిద్ధప్ప గురు స్వాముల పర్యవేక్షణలో వీరంతా శివరాత్రి రోజుకు శ్రీశైలం చేరుకోనున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ అమ్మసాని కొండల్‌రెడ్డి, అర్చకులు, శివస్వాముల కుటుంబ సభ్యులు స్వాములకు వీడ్కోలు పలికిన వారిలో ఉన్నారు.

సీఎం చిత్రపటానికి పాలభిషేకం



మల్లాపూర్: డివిజన్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు ధన్యవాదాలు తెలుపుతూ ఆదివారం మల్లాపూర్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు వినేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఎలిఫెంట్ సర్కిల్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఉప్పల్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్‌పటేల్ యూత్ కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ



మున్నూరు కాపు సంఘం నూతన కమిటీ సభ్యులు

మల్లాపూర్: నాచారం మున్నూరు కాపు సంఘం నూతన కమిటీని ఆదివారం మున్నూరు కాపు సంఘం సలహాదారులు ప్రొఫెసర్ సత్యనారాయణ, రిటైర్డ్ జడ్జి తోట అశోక్, తోట శ్రీనివాస్ సమక్షంలో ఎన్నుకున్నారు. నాచారం మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడిగా తిప్పిరి రాజబాబు, ప్రధాన కార్యదర్శిగా పప్పుల రవీందర్, కోశాధికారిగా చింతకుంట సాయిరాం, ఉపాధ్యక్షులుగా దేవేందర్, కైలాస్, నరేందర్, తోట రమేశ్‌తో పాటు ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లు ఎన్నికయ్యారు. అనంతరం అధ్యక్షుడు తిప్పిరి రాజబాబు మాట్లాడుతూ.. మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

మైదానంలో ఎల్‌ఈడీ దీపాల ఏర్పాటు



రామంతాపూర్: స్థానిక చిన్న చెరువు మైదానంలో విద్యుత్ దీపాలు లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారిందని గత నెలలో 'సాక్షి'తో ప్రచురితమైన 'గంజాయి గ్యాంగ్' అనే కథనానికి కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు స్పందించారు. ఆమె చొరవ తీసుకుని శనివారం చెరువు ప్రాంగణంలో 32 ఎల్ఈడీ విద్యుత్ బల్బులు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. చెరువు ప్రాంతంలో కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకుంటామన్నారు.

ఘనంగా సంప్రదాయ దినోత్సవం



రామంతాపూర్: గణేశ్‌నగర్‌లోని అరోరా అటానమస్ కళాశాలలో ఆదివారం అరోమా పేరిట సంప్రదాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి నృత్య నాటిక పోటీల్లో పాల్గొన్నారు. అనంతరం కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.మాధవి మాట్లాడుతూ.. సంప్రదాయ దినోత్సవ వేడుకల ద్వారా భిన్నత్వంలో ఏకత్వం అనే సందేశాన్ని సమాజానికి బలంగా వినిపించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ సతీశ్‌కుమార్, దేవేందర్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఈటల రాజేందర్ కలిసిన నాచారం నేతలు



మల్లాపూర్: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడంతో ఆదివారం నాచారం డివిజన్ బీజేపీ నేతలు ఆయనను కలిసి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు పద్మారెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మల్కా ప్రకాశ్, నవీన్, అనితారెడ్డి, యోగేశ్వర్‌రెడ్డి, దయానంద్ గౌడ్, వెంకటేశ్ గౌడ్, మంజుల, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



గౌతంనగర్: డివిజన్‌లోని సాయిబాబా ఆలయంలో సాయిబాబా ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు పరీక్షలు చేసి మందులు అందచేశారు. కార్యక్రమంలో డాక్టర్ వీవీ రజ్వంత్, పుష్పల గంగా శంకర్, సతీశ్‌కుమార్, రత్నకిషోర్, జగదీష్, శ్రీవాణి, అనులేఖ్య పాల్గొన్నారు.

ప్రభాకర్‌గౌడ్‌కు మాతృవియోగం

బోడుప్పల్: చెంగిచర్ల మాజీ వార్డు సభ్యుడు, బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్త ప్రభాకర్‌గౌడ్ తల్లి అమృత ఆదివారం ఉదయం మరణించారు. ఆమెకు మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్ యాదవ్, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, కార్పొరేటర్ కొత్త చందర్‌గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కొత్త రవిగౌడ్, మాజీ వార్డు సభ్యులు కుర్రి శివశంకర్, ఏర్పుల వెంకటేశం పూల మాలలు వేసి నివాళి అర్పించారు.



ఉప్పల్‌లో పోలియో చుక్కలు వేస్తున్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



చర్లపల్లిలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ బొంతు శ్రీదేవి



హబ్సిగూడలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్ చేతన



అల్వాల్‌లో.. డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి



గౌతంనగర్‌లో.. కార్పొరేటర్ సునీత రాముయాదవ్



శారదానగర్ బస్తీలో పోలియో చుక్కలు వేస్తున్న కార్పొరేటర్



గాంధీ గిరిజన బస్తీలో పోలియో చుక్కలు వేస్తున్న పరమేశ్వర్‌రెడ్డి

చుక్క.. ఆరోగ్యం ఎంచక్కా

ఆదివారం నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతమైంది. అప్పుడే పుట్టిన చిన్నారి నుంచి 5 సంవత్సరాల లోపు వారికి పోలియో చుక్కలు వేసేందుకు తల్లిదండ్రులు ఆరోగ్య కేంద్రాలకు క్యూ కట్టారు. వైద్య శాఖ అధికారులు గ్రామాలు, పట్టణాల్లోని ఆరోగ్య ఉప కేంద్రాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, బస్తీ దవాఖానాలు, ఇతర ఆస్పత్రుల్లో కేంద్రాలు ఏర్పాటు చేశారు.

–హబ్సిగూడ/ కుషాయిగూడ/ అల్వాల్/ మౌలాలి/ ఉప్పల్/ మల్లాపూర్/ రామంతాపూర్/ బోడుప్పల్



బోడుప్పల్‌లో కమిషనర్ రామలింగం



హెచ్‌బీకాలనీలో.. కార్పొరేటర్ ప్రభుదాస్



మౌలాలిలో.. కార్పొరేటర్ సునీత శేఖర్‌యాదవ్



విజయపురి కాలనీలో.. కార్పొరేటర్ రజిత పరమేశ్వర్‌రెడ్డి



మల్లాపూర్‌లో.. కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి

ఆలయ ప్రతిష్టని దిగజార్చుతున్నారు



సమావేశంలో మాట్లాడుతున్న నరిసింహారెడ్డి

రామంతాపూర్: ఇందిరానగర్‌లోని శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి ఆలయాన్ని అభివృద్ధి చేయకుండా కొంతమంది ఆలయ మాజీ ధర్మకర్తల పరిరక్షణ సమితి పేరిట గందరగోళం సృష్టిస్తున్నారని ఆలయ చైర్మన్ కోట్ల నరసింహారెడ్డి తెలిపారు. అంతేకాకుండా ఆలయ భూములను అన్యాక్రాంతం చేస్తున్నారని ఆరోపించారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆలయంలోని నాగదేవత, ఇతర విగ్రహాలతో పాటు ఒక శివలింగం శిథిలావస్థకు చేరాయని గుర్తుచేశారు. శివలింగం స్థానంలో గణేశ్ అనే భక్తుడు కాశీ నుంచి తెచ్చిన ఒక విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించామన్నారు. అయితే, ఈ విషయంపై పరిరక్షణ కమిటీ పేరిట కొంతమంది ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు. సమావేశంలో బాబ్జి సంజీవ్‌గౌడ్, సతీశ్, రఘునాథ్‌గౌడ్, సాయి, శ్యామ్‌రావు, శివ తదితరులు పాల్గొన్నారు.

అల్వాల్‌లో బీజేపీ నాయకులు సంబరాలు



అల్వాల్‌లో సంబరాలు జరుపుతున్న బీజేపీ నాయకులు

అల్వాల్: బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఈటల రాజేందర్ ఎంపికపై ఆదివారం బీజేపీ నాయకులు అల్వాల్‌లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేసి ఈటల రాజేందర్‌ని గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి నియోజకవర్గం కో-కన్వీనర్ మల్లికార్జునగౌడ్, నాయకులు దుండిగుల వెంకటేశ్, కార్తీక్‌గౌడ్, రవికిరణ్, అజయ్, మాణిక్యరెడ్డి, లక్ష్మణ్, మల్లికార్జున యాదవ్, అజిత్, సాయి, బన్సీలాల్, వినయ్, శంకర్, రామ్‌సింగ్, సుజాత, కరుణశ్రీ, పద్మిని, అరుణ, అనురాధ పాల్గొన్నారు.

ధరణిలో కదలిక..

నేటి నుంచి వేగవంతంగా ధరణి ప్రక్రియ

సాక్షి, మేడ్చల్ జిల్లా: ధరణి వినతుల పరిష్కార ప్రక్రియ జిల్లా వ్యాప్తంగా జోరుగా సాగుతోంది. సీసీఎల్ఏ నుంచి ఆర్డీఓ, తహశీల్దార్ కార్యాలయాలకు వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ యంత్రాంగం పరిశీలన చేపట్టింది. కార్యాలయ స్థాయిలో పరిశీలన చేసి వాటిని క్షేత్రస్థాయిలో విచారించనున్నారు. అనంతరం సమగ్ర నివేదికను ఆర్డీఓ, కలెక్టర్‌కు అందజేయనున్నారు. జిల్లాల్లో ధరణి దరఖాస్తుల పరిష్కారానికి 21 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేశారు.

◆ గ్రామస్థాయిలో భూముల వివాద పరిష్కారాల్లో చురుగ్గా ఉండే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థ రద్దు కావడంతో క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లిన మండల ప్రత్యేక బృందాలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. మరోవైపు కొన్ని తహశీల్దార్ కార్యాలయాలకు దరఖాస్తుల పంపిణీలో జాప్యం నెలకొన్నాయి. రెవెన్యూ డివిజన్ కార్యాలయాల్లో ఇటీవల కొంత మంది అధికారులు బదిలీ కావడంతో ఇక్కడ కూడా కొంత అయోమయం నెలకొంది. ఈ నెల 9 వరకు ఈ కార్యక్రమం కొనసాగనుండగా.. నేటి నుంచి ఈ ప్రక్రియలో మరింత వేగం పుంజుకోనుంది.

రెండు నెలల్లో 1,025 అప్లికేషన్లు

◆ జిల్లాల్లో గతేడాది డిసెంబరు ఆఖరు నాటికి తొమ్మిది వేలకు పైగా ఫిర్యాదులు నమోదు కాగా.. జనవరి, ఫిబ్రవరిల్లో మరో 1,025 పైగా దరఖాస్తులు వచ్చాయని తెలిసింది. వీటిని తొలుత క్షేత్రస్థాయిలో పరిశీలించి తహశీల్దార్, ఆర్డీఓ నివేదికల ద్వారా కలెక్టర్ దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నారు. పట్టాదారు పాసు పుస్తకాల్లో పేర్లు, ఆధార్ నంబరు, ఫోన్ నంబర్ల మార్పు తదితర వాటిని తహశీల్దార్ పరిధిలోనే పరిష్కారం లభించేలా ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. అయితే, తహశీల్దార్లకు లాగిన్ అప్పగించడంలో కొంత జాప్యం నెలకొంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

అందుబాటులో లేని రికార్డులు..

◆ జిల్లాలోని పలు మండలాల్లో వివాదంలో ఉన్న రెవెన్యూ, ఇతర భూములపై కూడా దరఖాస్తులు వచ్చాయి. వాటిని పరిశీలించే క్రమంలో పాత రికార్డులను పరిశీలించగా.. కొన్ని తహశీల్దార్ కార్యాలయాల్లో ఆయా రికార్డులు అందుబాటులో లేవని తెలుస్తోంది. ఇలాంటి దరఖాస్తులను ఉన్నతాధికారులకు నివేదించారు. ఒకటి, రెండు రోజుల్లో వీటిపై ఆదేశాలు రానున్నాయి. కొన్ని చోట్ల మాన్యువల్ పహాణీలు అందుబాటులో లేకపోవడంతో ప్రత్యేక బృందాలకు దరఖాస్తుల పరిష్కారంలో ఇక్కట్లు ఎదురవుతున్నట్లు సమాచారం. తొలి దశలో దరఖాస్తులు పరిశీలించి క్షేత్రస్థాయి విచారణ చేసిన అనంతరం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశంతో వాటిని పరిష్కరించేలా కసరత్తు చేయనున్నారు.

బీజేపీ నేతల సంబురాలు



మౌలాలి: మల్కాజ్‌గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ పేరును పార్టీ అధిష్ఠానం ప్రకటించడంతో ఆదివారం మౌలాలి కమాన్ వద్ద ఆ పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి సంబురాలు చేసుకున్నారు. అనంతరం మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో బీజేపీ డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, మోహన్ యాదవ్, శివ, శ్రీనివాస్ యాదవ్ శివగౌడ్, మహేశ్, ఫణి, నటరాజ్, శేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరిలో బీజేపీ జెండా ఎగురవేస్తాం



మల్కాజిగిరి: మల్కాజిగిరి పార్లమెంట్ స్థానంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్‌ను ప్రకటించడంతో మల్కాజిగిరి చౌరస్తాలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలో మరోసారి మోదీ నాయకత్వంలో బీజేపీ వస్తుందన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు శ్రవణ్, సునీతా యాదవ్, నాయకులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన మల్లన్న జాతర



పుట్ట మట్టి తెస్తున్న కార్పొరేటర్ జంగయ్య

బోడుప్పల్: చెంగిచర్ల రాజేశ్‌నగర్ కాలనీలోని శ్రీ కేతకి భ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి జాతర ఆదివారం వైభవంగా ప్రారంభమైంది. కార్యక్రమానికి 1వ డివిజన్ కార్పొరేటర్ బింగి జంగయ్యయాదవ్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు అనుగుణంగా జాతర నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పుట్ట బంగారం తెచ్చుట, లంకలు పోవుట, గంగస్నానం కార్యక్రమాల్లో నిర్వహించారు.

నేటి నుంచి పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన

కుషాయిగూడ: చర్లపల్లి పారిశ్రామిక వేత్తల సంఘం ఆధ్వర్యంలో నేటి నుంచి 6వ తేదీ వరకు సీఐఏ భవనంలో పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ఏర్పాటు చేస్తున్నట్లు డాక్టర్ కె.గోవిందారెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ప్రదర్శనలో చర్లపల్లి పారిశ్రామికలోనే కాకుండా ఇతర ఇండస్ట్రీస్ తయారు చేస్తున్న వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. వీటిలో సోలార్, ఈవీ చార్జెస్, మైనింగ్ అండ్ డ్రిల్లింగ్, ఎక్విప్‌మెంట్, ఇంజినీరింగ్ అండ్ హెవీ మెషినరీ, ఫ్యాబ్రికేషన్, ఫోర్జింగ్, ఫార్మా అండ్ కెమికల్, ఫర్నిచర్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, టెలీ కమ్యూనికేషన్ వస్తువులను ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఇక్కడ ప్రదర్శనలో ఉంచే వస్తువులు తక్కువ ధరకే అందిస్తామన్నారు. ఈ ప్రదర్శనలో జీడిమెట్ల, నాచారం, ఉప్పల్, పాశమైలారం, చుట్టుపక్కల పారిశ్రామిక వేత్తలు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటరత్నం, మోహన్, మూర్తి, ఎస్ఆర్‌సీ రెడ్డి, గంగాధర్ బాబు, వినోద్‌కుమార్, దత్త, రమేశ్ కృష్ణ, రాము, ఆర్ఎల్ఎన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి పొన్నంను కలిసిన 'పర్వతాలు'

మల్లాపూర్: గొర్రెల, మేకల కార్పొరేషన్ చైర్మన్ పదవిని కురుమలకు ఇవ్వాలని కోరుతూ కాప్రా సర్కిల్ కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి చౌదరి పర్వతాలు ఆదివారం మంత్రి పొన్నం ప్రభాకర్‌ను కలిసి కోరారు. అనంతరం పర్వతాలు తన బయోడెటాను మంత్రికి అందజేశారు.



మంత్రికి బయోడేటా అందజేస్తున్న పర్వతాలు

భగవద్గీత జ్ఞానయజ్ఞంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పూజల్లో ఎమ్మెల్యే ఎమ్మెల్యే దంపతులు, కార్పొరేటర్ శాంతి

అల్వాల్: ఓల్డ్ అల్వాల్‌లోని శ్రీ బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరుగుతున్న శ్రీమత్ భగవద్గీత జ్ఞానయజ్ఞం, శ్రీమత్ భగవద్గీత ప్రవచన సప్తాహంలో భాగంగా ఆదివారం రుద్రాభిషేకం నిర్వహించారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి దంపతులు, కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్‌రెడ్డి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ రఘురాం శర్మ, పెద్ది రమేశ్, శ్రీధర్, తిరుమలరావు, రాఘవేంద్ర, వెంకటరమణ, బ్రహ్మచారి, పద్మాచారి, శ్రీనివాస్, రామచంద్రరెడ్డి పాల్గొన్నారు.

యువత చైతన్యం కోసమే జ్ఞానమాల

అల్వాల్: జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా ఆదివారం లోతుకుంట అంబేడ్కర్ విగ్రహానికి ప్రజాసంఘాల నాయకులు పూలమాల సమర్పించారు. ఈ సందర్భంగా సీనియర్ కార్మిక విభాగం నాయకుడు ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. హక్కులు, అధికారాలు, ప్రజాస్వామ్యంపై యువతరాన్ని చైతన్యం చేసేందుకు జ్ఞానమాల కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జ్ఞానమాల నిర్వహణ కమిటీ సభ్యుడు అనంతరాజ్, సీనియర్ జర్నలిస్ట్ ఆస శ్రీరాములు, శ్రవణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

